నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
శుక్రవారం
27-06-2025
పేజీలు: 02




## మైసాగా వస్తున్న రష్మిక

నేషనల్ క్రష్ రష్మిక తన కెరీర్‌లో దూసుకుపోతుంది. పుష్ప 2, ఛావా, సికందర్ సినిమాల్లో తన ప్రతిభను చాటిన ఈ ముద్దుగుమ్మ ఇటీవల కుబేరాతో మరో హిట్ తన ఖాతాలో వేసుకుంది. ఇక ఇప్పుడు మరో విభిన్నమైన పాత్రతో ప్రేక్షకులని అలరించడానికి సిద్ధమైంది. ఈ రోజు రష్మిక తన కొత్త ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. ఈ సినిమాకు "మైసా" అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఈ చిత్రానికి రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఎమోషన్, పవర్, యాక్షన్ మేళవించిన పాత్రను రష్మిక పోషించబోతున్నట్లు ఫస్ట్ గ్లింప్స్ ద్వారా స్పష్టం అవుతుంది.ముక్కు పుడక, ట్రెడిషనల్ శారీతో పాటు రక్తంతో కూడిన ముఖం ఆమె పవర్ ఫుల్‌గా కనిపించారు ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి రష్మిక స్పందిస్తూ--- "నేను ఎప్పుడూ కొత్తదనం, వైవిధ్యం కోరుకుంటాను. అందుకే అలాంటి కథలకే ప్రాధాన్యత ఇస్తాను. 'మైసా' అలాంటి చిత్రమే. ఇది నేను ఇంతకు ముందెన్నడూ చేయని పాత్ర,ఇది నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది. ఈ సినిమాను మీ ముందుకు తీసుకురావడానికి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. ఇది ఆరంభం మాత్రమే అని తెలియజేసింది.

# కన్నప్ప మూవీ రివ్యూ

మంచు విష్ణు హీరోగా పాన్ ఇండియా లెవెల్లో అగ్ర తారలు కలయికలో దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రమే 'కన్నప్ప'. మంచి అంచనాలు నడుమ వచ్చిన ఈ సినిమా యదార్థ ఘటన ఆధారంగా తెరకెక్కించారు. మరి ఈ సినిమా ఏ మేర ఆకట్టుకుందో రివ్యూలో చూద్దాం రండి. 2వ శతాబ్దంలో నడిచే ఈ కథ కాళహస్తి ప్రాంతంలో ఓ ఐదు తెగలలో ఒకదానికి చెందిన తిన్నడు (మంచు విష్ణు) తన చిన్నతనంలోనే జరిగిన ఒక విషాద ఘటనతో సృష్టిలో దేవుడే లేడు ఒట్టి రాయి మాత్రమే అనే భావనతో బ్రతుకుతాడు. ఇంకోపక్క ఆ దగ్గరలోనే ఉండే వాయు లింగంకి వంశపారంపర్యంగా మహాదేవ శాస్త్రి (మోహన్ బాబు) ఎంతో గోప్యంగా ఉంచుతూ తానే మహాశివునికి పరమ భక్తుడిని అనే భావనతో ఉంటాడు. మరి ఈ వాయు లింగానికి ఉన్న దివ్య శక్తుల రీత్యా దానిని సొంతం చేసుకోవాలి అనుకునే కాలా ముఖుడు (అర్పిత్ రంక) వల్ల వీరి తెగలకి వచ్చిన ఆటంకం ఏంటి? దేవుడే లేడు అనే తిన్నడుకి రుద్ర (ప్రభాస్) చూపిన మార్గం ఏంటి? అసలు ఈ తిన్నడు కన్నప్పగా ఎందుకు మారాడు? తన గత జన్మ రహస్యం ఏమైనా ఉందా? లాంటివి తెలియాలి అంటే ఈ చిత్రాన్ని వెండితెరపై చూడాల్సిందే. ఈ చిత్రంలో మేజర్ ప్లస్ పాయింట్స్ లో మొదటిగా మంచు విష్ణు కోసమే చెప్పాలి. తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పిన మాటకి తన లైఫ్ టైం పెర్ఫార్మన్స్ ని ఈ చిత్రానికి తను ఇచ్చేసాడు అని చెప్పడంలో సందేహమే లేదు. ఒక నాస్తికుడుగా ఎంతైతే కాన్ఫిడెన్స్ గా కనిపించాడో అంతే రీతిలో మహా శివుని భక్తునిగా అంతకు మించే తన లోని నటుడుని అందరికీ చూపించి విమర్శకుల నోర్లు మూయిస్తాడు. ముఖ్యంగా క్లైమాక్స్ సీక్వెన్స్ లో అయితే తన డామినేషన్ ఓ రేంజ్ లో కనిపిస్తుంది. సాలిడ్ పర్సనాలిటీతో సింగిల్ టేక్ డైలాగ్స్ తో ఎమోషనల్ గా ఇంకోపక్క అగ్రెసివ్ గా అన్ని వెరీయేషన్స్ ని విష్ణు అద్భుతంగా చూపించాడు. అంతేకాకుండా తనపై త్రిశూలంతో ఓ ఎలివేషన్ సీన్ విజిల్ వేసేలా ఉంటుంది. ఇక మరో మేజర్ ప్లస్ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పవచ్చు. మొదట్లో తన పాత్రపై ఏవో కామెంట్స్ వచ్చి ఉండొచ్చు




కానీ సినిమాలో తన రోల్ ని అందులో ప్రభాస్ నటన చూసిన తరువాత ఆ కామెంట్స్ అందరూ వెనక్కి తీసుకోవాల్సిందే. ఇంకా చెప్పాలంటే ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా కథనమే మారిపోయింది. అక్కడ నుంచి ఎలాంటి డీవియేషన్ లేకుండా క్లైమాక్స్ వరకు ఆద్యంతం చాలా ఆసక్తికరంగా సాగింది. ప్రభాస్ తన డైనమిక్ ప్రెజెన్స్ ని చాలా మంది ఊహించను కూడా ఊహించని రేంజ్ లో కనిపించి చాలా బలం చేకూర్చాడు. అలాగే మోహన్ లాల్ సాలిడ్ కేమియో సినిమాలో వర్కౌట్ అయ్యింది. తనతో పాటుగా మంచు విష్ణుపై ఓ కీలక సన్నివేశం సర్ప్రైజింగ్ గా అనిపిస్తుంది. ఇంకా శివ పార్వతులుగా అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ లు ఒదిగిపోయారు. అక్షయ్ కుమార్ నోట తెలుగు లోనే డైలాగులు పలికించడం మరో విశేషం. ఇలా మోహన్ బాబు తనకి ఈ తరహా పాత్రలు ఇస్తే ఎలా విశ్వరూపం చూపిస్తారో అదే రీతిలో తన అనుభవాన్ని చూపించారు. వీరితో పాటుగా ప్రీతి ముకుందన్ సినిమాలో బాగుంది. ఇంకా ఇతర నటీనటులు బాగా చేశారు. ఇక వీటితో పాటుగా సినిమాలో ఎమోషన్ ని దైవత్వాన్ని ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి దర్శకుడు బాగా నడిపించారు. హార్డ్ హిట్టింగ్ క్లైమాక్స్ అయితే కదిలిస్తుంది. ప్రస్తుత జెనరేషన్ కి ఆ శివునికి ఉన్న మహాభక్తుని కథని ఆకట్టుకునేలా చూపించడం బాగుంది. ఈ సినిమాలో మెప్పించే అంశాలతో పాటుగా ఒకింత నొప్పించే అంశాలు కూడా కొన్ని లేకపోలేవు. హీరోయిన్ తో రొమాంటిక్ యాంగిల్ సన్నివేశాలు పాటలు తగ్గించేసి ఉంటే బాగుండేది. ఒక ఫ్లోలో వెళ్లే సమయంలో ఇవి ఇబ్బందిగా అనిపిస్తాయి. అలాగే ప్రభాస్ ఎంట్రీ ముందు వరకు కథనం ఇంకా ఇంట్రెస్టింగ్ గా సాగితే బాగుండు. చాలా వరకు సీన్స్ ఒకింత ల్యాగ్ అనిపిస్తాయి. అంతేకాకుండా ఫస్టాఫ్ లో ఆ గూడెం తెగలు వారి నడుమ వైరం, యుద్ధ సన్నివేశాలు అంత ఎంగేజింగ్ గా అనిపించవు. యాక్షన్ పార్ట్ కూడా ఒకింత వీక్ గా అనిపిస్తుంది. వీటిని ఇంకా బెటర్ గా డిజైన్ చేయాల్సింది. అలాగే వి ఎఫ్ ఎక్స్ ని కూడా మెరుగ్గా చేయాల్సింది. ఈ సినిమాలో నిర్మాణ విలువలు బాగున్నాయి. కానీ ఇంకా బెటర్ గా ఉండాల్సింది. ముఖ్యంగా వి ఎఫ్ ఎక్స్ పనులకి ఇంకొంచెం ఎక్కువ ఖర్చు పెట్టి బెటర్ విజువల్స్ ని చూపాల్సింది. స్టీఫెన్ డావెస్సి పాటలు చాలా బాగున్నాయి. బాక్గ్రౌండ్ స్కోర్ ఓకే అనిపిస్తుంది. షెల్డన్ చావ్ ఇచ్చిన కెమెరా వర్క్ బాగుంది. ప్రొడక్షన్ డిజైన్ కూడా సినిమాలో బాగుంది. ఆంటోనీ ఎడిటింగ్ బానే ఉంది కానీ కొన్ని అనవసర సీన్స్ తగ్గించాల్సింది. ఈ సినిమాకి కథ, స్క్రీన్ ప్లే మంచు విష్ణు అందించాడు. తన కథలో ఎమోషన్, దైవత్వాన్ని మహాభారతం దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ బాగానే ప్రెజెంట్ చేశారు. విష్ణు కూడా స్క్రీన్ ప్లే బాగా డిజైన్ చేసాడు కానీ కొన్ని అనవసర సీన్స్ తగ్గించి డివోషనల్ ట్రాక్ లోనే నడిపి ఉంటే కన్నప్ప దీనికంటే ఇంకా సాలిడ్ ట్రీట్ ఇచ్చి ఉండేది. ఓవరాల్ గా వీరి వర్క్ మాత్రం బాగుంది. ఇక మొత్తంగా చూసుకున్నట్లయితే ఈ 'కన్నప్ప' సినిమా ఒక ఆకట్టుకునే హార్డ్ హిట్టింగ్ ఎమోషనల్ డ్రామా అని చెప్పవచ్చు. కథనంకి తగ్గట్టుగా ప్లాన్ చేసిన అగ్ర తారాగణం ఈ సినిమాలో పర్ఫెక్ట్ గా కనిపించగా ప్రభాస్ వచ్చిన తర్వాత నుంచి సినిమా మరో లెవెల్ కి వెళ్ళిపోతుంది. అక్కడ నుంచి టేకోవర్ చేసిన విష్ణు ఒక సాలిడ్ ఎమోషనల్ ట్రీట్ తో చాలా రోజులు తర్వాత ఒక హిట్టింగ్ డివోషన్ డ్రామాని ప్రేక్షకులకు అందించాడు. ఫస్టాఫ్ ఇంకా కొన్ని సీన్స్ మినహాయిస్తే ఈ చిత్రం ఆడియెన్స్ ని మెప్పించి కదిలిస్తుంది.

## ఎలక్ట్రిక్ స్కూటీ పేలి వృద్ధురాలు మృతి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లా యర్రగుంట్లలో ఎలక్ట్రిక్ బైక్ పేలడంతో మహిళ చనిపోయింది. పోట్లదుర్తిలో స్కూటీకి ఛార్జింగ్ పెడుతుండగా అది పేలిపోయింది. పక్కనే నిద్రిస్తున్న వెంకట లక్ష్మమ్మ(62) అనే వృద్ధురాలు మృతి చెందింది. ఎలక్ట్రిక్ స్కూటీలు రోడ్లపై షార్ సర్క్యూట్ తో పేలిపోయిన విషయం తెలిసిందే. ఛార్జింగ్ పెట్టడంతో ఎక్కడైనా తప్పిదం జరిగిందా? లేక ఎలక్ట్రిక్ వాహనాలలో లోపంతో పేలుతున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటివి జరిగినప్పుడు ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలపై కేసులు వేయాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## జగన్నాథ రథ యాత్రలో అపశృతి.. భక్తులపైకి దూసుకెళ్లిన ఏనుగు!

గుజరాత్‌లోని గోల్‌వాడ దగ్గర జగన్నాథ రథయాత్రలో అపశృతి చోటు చేసుకుంది. యాత్రలో భాగంగా ఉన్న ఏనుగు ఒక్కసారిగా భక్తులపైకి దూసుకెళ్లింది. దీంతో భక్తులంతా భయంతో బయటికి పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. తొక్కిసలాటలో గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం. కాగా, ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

**ఘనంగా పూరీ జగన్నాథ రథయాత్ర..**

ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ జగన్నాథ రథయాత్ర ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. కన్నుల పండుగగా జరిగే ఈ యాత్రను చూడడానికి దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ రథయాత్రలో భక్తులు జగన్నాథుడు, ఆయన సోదరసోదరీమణులు బలభద్రుడు, సుభద్రలకు చెందిన రథాలను లాగుతారు. ఈ ముగ్గురు దేవుళ్లు ముందుగా గుండిచా ఆలయానికి వెళ్లి అక్కడ కొంత కాలం గడుపుతారు. తరువాత అక్కడ నుంచి జగన్నాథ ఆలయానికి తిరిగి వస్తారు. అంటే జూన్27న మొదలైన ఈ రథయాత్ర జులై 8న ముగ్గురు దేవతలు తమ ప్రధాన మందిరానికి తిరిగి రావడంతో ముగుస్తుంది. 12వ శతాబ్దం నుంచి నేటి వరకు ఏటా పూరీ జగన్నాథుని రథయాత్ర అంగరంగ వైభవంగా జరుగుతూనే ఉంది.

**భద్రతా ఏర్పాట్లు..**

పూరీ జగన్నాథుని రథయాత్రకు దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో అధికారులు 10,000 మంది భద్రతా సిబ్బందిని నియమించారు. వీరిలో ఒడిశా పోలీసులు సహా సెంట్రల్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏపీఎఫ్)కు చెందిన 8 కంపెనీలు ఉన్నాయి. నిఘా కోసం పోలీసులు పూరీ పట్టణంలో 250కి పైగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్-ఎనేబుల్డ్ కెమెరాలు అమర్చారు.

## ఎలైట్ బాక్సింగ్ టోర్నీలో నిఖత్

ఈ రోజు నుంచి హైదరాబాద్ వేదికగా జరుగనున్న ఎలైట్ మహిళల బాక్సింగ్ టోర్నీలో రెండుసార్లు ప్రపంచ చాంపియన్ నిఖత్ జరీన్ బరిలోకి దిగుతున్నది. ఈనెల 27 నుంచి జూలై 1వ తేదీ వరకు సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగే టోర్నీలో నిఖత్‌తో పాటు ఒలింపిక్స్ కాంస్య విజేత లవ్లీనా బొర్గోహైన్, వరల్డ్ యూత్ చాంపియన్ అంకుశిత బొరో పోటీపడబోతున్నారు. భారత బాక్సింగ్ సమాఖ్య(బీఎఫ్ఐ), సాట్స్ సహకరంతో తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న టోర్నీలో మొత్తం 15 జట్లు తలపడనున్నాయి. ఇందులో ఆతిథ్య తెలంగాణ సహా రైల్వేస్, హర్యానా, ఆల్ ఇండియా పోలీస్, సర్వీసెస్, పంజాబ్, చండీగఢ్, యూపీ, ఢిల్లీ, రాజస్థాన్, మహారాష్ట్ర, తమిళనాడు, సిక్కిం, సాయ్ టీమ్ బరిలో ఉన్నాయి.



## హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు.. 250 మందిని రక్షించిన రెస్క్యూ టీమ్

దేశంలోని పలు రాష్ట్రాలను వరదలు ముంచెత్తాయి. ముఖ్యంగా ఉత్తరాది రాష్ట్రాల్లో వరద బీభత్సం సృష్టించింది. హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వరదలు సంభవించాయి. కాంగ్రా, కులు జిల్లాల్లో సంభవించిన ఈ వరదల కారణంగా ఐదుగురు మరణించారు. ధర్మశాలలోని కొన్ని ప్రాంతాలను కూడా వరదలు చుట్టుముట్టాయి. ఈ ఆకస్మిక వరదల్లో అనేక మంది కొట్టుకుపోయినట్లు కాంగ్రా పోలీసు సూపరింటెండెంట్ షాలిని అగ్నిహోత్రి తెలిపారు. ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు రంగంలోకి దిగినట్లు చెప్పారు. వరదలో కొట్టుకుపోయిన వారి కోసం గాలింపు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఇప్పటి వరకూ దాదాపు 250 మందికిపైగా ప్రజలను సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు. 'కొందరు ఆకస్మిక వరదల్లో కొట్టుకుపోయారు. నిన్న ఎస్‌డీఆర్ఎఫ్, స్థానిక పోలీసులు, హిమాచల్ ప్రదేశ్ హోమ్ గార్డ్ వాలంటీర్లు సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 250 మందిని రక్షించగలిగారు. నిన్న రెండు మృతదేహాలను వెలిగితీగా.. ఇవాళ మూడు మృతదేహాలను వెలికితీశారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి' అని షాలిని అగ్నిహోత్రి వెల్లడించారు.



## హాలీవుడ్ నటుడు బ్రాడ్ పిట్ ఇంట్లో భారీ చోరీ



హాలీవుడ్ నటుడు బ్రాడ్ పిట్ ఖరీదు చేసిన ఇంట్లో చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. లాస్ ఏంజిల్స్ ఉన్న ఆ ఇంట్లోకి ముగ్గురు దొంగలు చొరబడినట్లు భావిస్తున్నారు. ఇంట్లో ఉన్న ఖరీదైన వస్తువుల్ని ఎత్తుకెళ్లినట్లు చెబుతున్నారు. లాస్ ఏంజిల్స్‌లోని లాస్ ఫెలిజా ప్రాంతంలో ఆ ఇల్లు ఉన్నది. 2023లో ఆ ఇంటిని బ్రాడ్ పిట్ కొన్నట్లు ఓ రియల్ ఎస్టేట్ సంస్థ తెలిపింది. అయితే బ్రాడ్ పిట్ ప్రస్తుతం తన కొత్త చిత్రం ఎఫ్1 ప్రీమియర్ టూర్‌లో ఉన్నారు. లండన్‌లో ఆ ఫిల్మ్ ప్రీమియర్ సందర్భంగా ఆయన అక్కడకు వెళ్లారు. మరో హాలీవుడ్ నటుడు టామ్ క్రూజ్, ఫార్ములా వన్ డ్రైవర్ లివిస్ హామిల్టన్ కూడా ఆ ప్రీమియర్ షోకు హాజరయ్యారు. చోరీ జరిగిన సమయంలో బ్రాడ్ పిట్ ఇంట్లో ఉన్నాడా లేదా, లేక చోరీకి గురైన వస్తువుల విలువ ఎంత అన్న విషయాన్ని లాస్ ఏంజిల్స్ పోలీసులు వెల్లడించలేదు.

## విషపూరిత ఆహారం తిని ఐదు పులులు మృతి

విషపు ఆహారం తిని ఐదు పులులు మృతి చెందిన సంఘటన కర్నాటక రాష్ట్రం చామరాజనగర జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడు, కర్నాటక, కేరళ సరిహద్దులోని మళేమహదేశ్వర వన్యధామం ప్రాంతంలో ఐదు పులులు చనిపోయాయి. గుర్తు తెలియని వ్యక్తులు విషపూరిత ఆహారం పెట్టడంతోనే పులులు మృతి చెందాయని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు అటవీ శాఖ అధికారులు అక్కడికి పులుల ఐదు కళేబరాలను స్వాధీనం చేసుకున్నారు. మృతి చెందిన వాటి తల్లి పులి, నాలుగు కూనలు ఉన్నట్టు సమాచారం. మూడు రోజుల్లో దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని కర్నాటక మంత్రి ఈశ్వర్ కండే అధికారులకు ఆదేశించారు.

నేటి దినపత్రిక సూర్య EVENING EDITION 4PM
www.suryaa.com

# ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై ఆంక్షలు



ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఉన్నందున సిఎం ఆమో దం లేకుండా బదిలీలు చేయవద్దని ప్రభుత్వం ఉ త్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం ఆ ర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సు ల్తానియా జీఓ నెంబర్ 114 పేరుతో ఉత్తర్వులు జారీ చేశారు. 2024 ఆగస్టు 1 నుండి రాష్ట్ర ప్రభు త్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం అమలులోకి వ చ్చిందని, అయితే కొన్ని పరిస్థితుల్లో మాత్రమే మి నహాయింపు ఉంటుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉద్యోగులను బదిలీ చేయకుండా ఖాళీగా ఉన్న పోస్టులకే పదోన్నతులపై ఉద్యోగులను ని యమించాలని సూచించింది. పదవుల రద్దు, హే తుబద్ధీకరణ, తిరిగి పంపే విధానాలు, విదేశీ సేవలపై డిప్యూటేషన్‌లు, క్రమశిక్షణ చర్యలు వంటి సందర్భాల్లో కూడా ఇతర ఉద్యోగులను బదిలీ చేయకుండా ఖాళీ పోస్టుల్లోనే నియామకాలు జరగాలని పేర్కొంది. ఆరు నెలలకన్నా ఎక్కువ సెలవుల తర్వాత ఉద్యోగంలో చేరినవారు కూడా ఖాళీగా ఉన్న పోస్టుల్లోనే నియమించబడాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉద్యోగులు గరిష్టంగా ఆరు నెలల వరకూ పొందే వార్షిక సెలవుల స్థానాన్ని ఇతరులతో భర్తీ చేయరాదని తెలిపింది. కొన్ని శాఖలు ప్రభుత్వం విధించిన బదిలీ నిషేధాన్ని వి స్మరించి ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, గతంలో అమలులో ఉన్న జీఓల ఆ ధారంగా బదిలీలు చేస్తున్నందున అవి ఇక వర్తిం చవని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ అంశాన్ని పరిశీలించిన తరువాత ప్రభుత్వం అన్ని శాఖల్లో జీఓల్లో పేర్కొన్న మినహాయింపులు అని స్పష్టం చేస్తూ కఠినంగా పాటించాలని సూచించింది.

# ప్రీతి ముకుందన్ హాట్ లుక్

మంచు విష్ణు కన్నప్ప సినిమాలో కథానాయికగా తమిళ్ బ్యూటీ ప్రీతి ముకుందన్ నటించింది. ఇది ఆమెకు రెండో తెలుగు సినిమా. గతంలో ప్రీతి ముకుందన్ శ్రీ విష్ణు నటించిన ఓం భీమ్ బుష్ సినిమాలో నటించింది.తమిళనాడులోని తిరుచిరాపల్లికి చెందిన ప్రీతి ముకుందన్ చిన్నప్పుడే భరతనాట్యం నేర్చుకుంది. హిప్‌హాప్ నృత్యంలోనూ ప్రావీణ్యం సొంతం చేసుకుంది. ఇక చదువు విషయానికి వస్తే బీటెక్ పూర్తి చేసింది. కాలేజీ రోజుల్లో మోడలింగ్ చేసింది ప్రీతి. ఈ క్రమంలోనే పలు వాణిజ్య ప్రకటనల్లోనూ నటించింది. ఇక సినిమాల్లోకి రాక ముందు కొన్ని ఆల్బమ్ సాంగ్స్, మ్యూజిక్ వీడియోల్లోనూ నటించి మెప్పించింది ప్రీతి ముకుందన్.ప్రీతి నటించిన మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2'. యూట్యూబ్‌లో ఈ ఆల్బమ్‌కు దాదాపు 6 మిలియన్స్‌కు పైగా వ్యూస్ వచ్చాయి. ఇక ఓం భీమ్ బుష్ సినిమాతో టాలీవుడ్ కు పరిచయమైందీ అందాల తార. ఈ మూవీలో ఆమె జలజ అనే పాత్రలో ఆకట్టుకుంది ప్రీతి.




# విరాటపాలెం పీసీ మీనా రిపోర్టింగ్ రివ్యూ




రెక్కీ లాంటి అద్భుతమైన సిరీస్‌ను తీసిన దర్శకుడు కృష్ణ పోలూరు మళ్లీ ఇప్పుడు 'విరాటపాలెం పీసీ మీనా రిపోర్టింగ్' అంటూ వచ్చారు. ఇందులో అభిజ్ఞా వుతలూరు హీరోయిన్‌గా నటించారు. టీజర్, ట్రైలర్‌లు అయితే సిరీస్ మీద అంచనాలు పెంచేశాయి. ఆ ఊర్లో అసలు పెళ్లిళ్లు ఎందుకు జరగవు.. పెళ్లి జరిగితే పెళ్లి కూతురు వెంటనే ఎందుకు చనిపోతుంది? ఊరికి పట్టిన శాపం ఏంటి? అనేది ఓ సారి తెలుసుకుందాం. విరాటపాలెం అనే ఓ ఊరు. ఆ ఊర్లో పదేళ్లుగా పెళ్లి తంతు జరగదు. మధ్యలో అలా పెళ్లి చేసుకోవాలని చూసిన వారంతా కూడా చనిపోతూ ఉంటారు. పెళ్లి అయిన వెంటనే ఆ నూతన వధువు రక్తం కక్కుకుని చనిపోతుంటుంది. దీంతో ఇది ఊరికి పట్టిన శాపం అని గ్రామస్థులంతా నమ్ముతారు. అలా పదేళ్లుగా ఊర్లో పెళ్లి తంతు జరగకుండా ఉంటుంది. ఈ క్రమంలో ఆ ఊరికి కొత్త కానిస్టేబుల్ మీనా (అభిజ్ఞా వుతలూరు) ట్రాన్స్‌ఫర్ అయి వస్తుంది. ఆ ఊరి పరిస్థితులు, అక్కడి శాపం గురించి తెలుసుకుని ఆశ్చర్యపోతుంది. మల్లి, రంగ పెళ్లి జరగడం, ఆ తెల్లారే మల్లి చనిపోవడం వంటివన్నీ కూడా మీనా చూస్తుంది. దీంతో అసలు సంగతి ఏంటో తెలుసుకునేందుకు మీనా రంగంలోకి దిగుతుంది. ఆ ఊరి ప్రెసిడెంట్ కొడుకుని మీనా పెళ్లి చేసుకునేందుకు రెడీ అవుతుంది? ఆ తరువాత మీనాకు ఏం జరుగుతుంది? మీనా కూడా అందరి అమ్మాయిల్లానే చనిపోతుందా? ఈ మరణాల వెనుకున్న రహస్యాన్ని ఛేదిస్తుందా? అసలు అది ఊరికి పట్టిన శాపమా? ఎవరైనా కావాలని చేస్తున్న హత్యలా? అన్నదే కథ. ఓ సిరీస్‌ను ఇంత నీరసంగా, ఇంత నిదానం, ఎక్కడా ఓ ఎంగేజింగ్ పాయింట్ లేకుండా.. ఎక్కడా హై మూమెంట్ ఇచ్చే ఒక్క సీన్ పెట్టకుండా తీయడం ఎలా అన్నది విరాటపాలెంను చూసి నేర్చుకోవచ్చనిపిస్తుంది. అసలు పాయింట్ కొత్తగానే అనిపిస్తుంది. కానీ ఆ పాయింట్ సిరీస్‌గా మారి ఆడియెన్స్ ముందుకు వచ్చే సరికి తేడా కొట్టేసినట్టుంది. ఎక్కడా ఎవ్వరిలోనూ సీరియస్ యాక్టింగ్ కనిపించదు. అసలు కథ, కథనంలోనే సీరియస్ నెస్ లేదనిపిస్తుంది. ఓ ఊరు.. ఓ ఊరులో నవ వధువులు చనిపోవడం.. అది శాపం అని నమ్మే ఊరు.. ఆ మిస్టరీని ఛేదించేందుకు వచ్చే కానిస్టేబుల్ ఇలా పాయింట్లలా చెప్పుకుంటూ వెళ్తే అంతో ఇంతో ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తుంది. కానీ మనం ఈ సిరీస్‌ను చూస్తుంటే మాత్రం ఎక్కడా ఇంట్రెస్టింగ్‌గా కనిపించదు. ఒక్క చోట కూడా వావ్ అనిపించే సీన్ పడదు. పైగా ఇలాంటి సస్పెన్స్, క్రైమ్ థ్రిల్లర్లకు.. ముందు నుంచీ మంచి వాళ్లుగా ఎవరిని చూపిస్తారో చివరకు వాళ్లే విలన్ అన్న కామన్ ఫార్ములా అందరికీ తెలిసిందే. అలా ఊర్లోని కొన్ని పాత్రల్ని క్రియేట్ చేసి, వాటిపై కాస్త నెగెటివ్ యాంగిల్ చూపించి.. వాళ్ల చుట్టూ కథను తిప్పాలని దర్శకుడు, రచయిత చూసినట్టున్నారు. కానీ అక్కడ రైటింగ్ గానీ, మేకింగ్ గానీ ఏ మాత్రం ఇంట్రెస్టింగ్‌గా అనిపించదు. ఉన్న ఏడు ఎపిసోడ్స్‌లో ఏ ఒక్కరి యాక్టింగ్ కూడా ఆడియెన్స్ హత్తుకోదు. ఏ ఒక్క చోట కూడా మెప్పించే సీన్ పడదు. ఏ ఒక్క పాత్ర కూడా సరిగ్గా ఎమోషన్స్ పండించలేదనిపిస్తుంది. ఏ ఒక్క ఎపిసోడ్ కూడా ఉత్కంఠగా సాగదు. హీరోయిన్ పాత్ర ఎక్కడా కూడా ఇంపాక్ట్ క్రియేట్ చేయదు. అన్ని ఎమోషన్స్ చాలా కృతకంగా, చాలా అంటే చాలా ఆర్టిఫీషియల్‌గా అనిపిస్తాయి. ఏ పాత్ర కూడా మంచి నటనను కనబర్చారే అని అనిపించదు. అంతా కూడా ఓ షార్ట్ ఫిల్మ్ చూసిన ఫీలింగ్ కలుగుతుంది. టెక్నికల్‌గా కూడా ఈ మూవీ ఏమాత్రం మెప్పించదు. అంతా ఒకే సెట్‌లో, ఒకే చోట తిప్పి తిప్పి చూపించారనిపిస్తుంది. విజువల్స్ కూడా గొప్పగా అనిపించవు. క్యాస్ట్యూమ్స్ ఓకే అనిపిస్తాయి. ఎడిటింగ్, స్క్రీన్ ప్లే ప్రధాన లోపం అనిపిస్తుంది. ఇక లాజిక్స్ వెతక్కపోతే మరీ మంచిది. నటీనటుల విషయంలోనూ చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సిందనిపిస్తుంది. ఏ ఒక్క ఆర్టిస్ట్ కూడా సహజంగా నటించలేదనిపిస్తుంది. అసలు ఏ పాత్ర కూడా ప్రేక్షకుల మీద ప్రభావం చూపలేకపోతుందంటేనే వారంతా ఏ రేంజ్‌లో నటించి ఉంటారో అర్థం చేసుకోవచ్చు. మీనా పాత్రలో హీరోయిన్ అయితే ఏ మాత్రం కూడా ఆకోట్టుకోదనిపిస్తుంది. యాక్టింగ్ అయినా, లుక్స్ అయినా కూడా ఏవీ కూడా సెట్ కాలేదనిపిస్తుంది. కిట్టు, రంగ, మల్లి, ప్రెసిడెంట్, భ్రమరాంబ, చినబాబు ఇలా ఎన్నో పాత్రలుంటాయి. కానీ ఏ ఒక్కటి కూడా ఆడియెన్స్‌కు నచ్చకపోవచ్చు. కథ, కథనం తేడా కొట్టినప్పుడు ఆర్టిస్టులు తమ తమ పర్ఫామెన్స్‌లతో అయినా నిలబెడుతుంటారు. ఇక్కడ రెండూ తేడా కొట్టేశాయనిపిస్తుంది.

## స్కూల్‌కి వెళ్తున్న బాలుడిని ఢీకొట్టిన టిప్పర్



హైదరాబాద్‌లోని మేడ్చల్ జిల్లా, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట్ వద్ద గల పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ సమీపంలో జరిగిన ఒక దారుణ రోడ్డు ప్రమాదంలో ఒకటో తరగతి చదువుతున్న బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో తల్లితో కలిసి స్కూటీపై స్కూలుకు వెళ్తున్న బాలుడిని టిప్పర్ లారీ ఢీకొని, ఆ తర్వాత అతనిపై నుంచి వెళ్లడంతో బాలుడు నుజ్జునుజ్జయ్యాడు. ఈ హృదయవిదారక సంఘటన స్థానికంగా భారీ ట్రాఫిక్ జామ్‌కు కారణమైంది, పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. సమాచారం ప్రకారం, ఈ ఘోర ప్రమాదం ఉదయం స్కూల్ సమయంలో జరిగింది. బాలుడు తన తల్లితో కలిసి స్కూటీపై స్కూలుకు వెళ్తుండగా, వేగంగా వస్తున్న టిప్పర్ లారీ వారిని ఢీకొట్టింది. ఈ ఘటనలో బాలుడు తీవ్ర గాయాలతో సంఘటనా స్థలంలోనే మృతి చెందగా, తల్లికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు, అయితే ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి కచ్చితమైన సమాచారం ఇంకా అందుబాటులో లేదు.

## నవ వధువుపై భర్త స్నేహితుడి అత్యాచారం

అమరావతిలో ఓ  నవ వధువుపై అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా గురువారం వెలుగులోకి వచ్చింది. భర్త ఇంట్లో లేని సమయంలో అతడి స్నేహితుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడి మిత్రులతో వీడియో తీశాడని బాధితురాలు తెలిపింది. అదే సమయంలో భర్త రావడంతో మనస్తాపానికి గుర్రై ఆత్మహత్యాయత్నం చేసింది. గుంటూరు జీజీహెచ్‌లో ఆమె చికిత్స పొందుతుంది. కేసు నమోదు చేసి పోలీసులు నిందితుల కోసం గాలింపు చేస్తున్నారు.

## ప్రోమోతో హైప్ పెంచిన బిగ్ బాస్ టీమ్




తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న పాపులర్ రియాలిటీ షో బిగ్ బాస్ సీజన్ 9 త్వరలో ప్రారంభం కానుంది. ఇప్పటివరకు ఎనిమిది సీజన్లను విజయవంతంగా పూర్తిచేసిన ఈ షో, తొమ్మిదో సీజన్‌తో మరింత ఎంటర్‌టైన్‌మెంట్ అందించేందుకు రెడీ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ సీజన్ సెప్టెంబర్ మొదటివారంలో ప్రారంభం కానుంది. బిగ్ బాస్ 9కి సంబంధించిన ప్రోమోను తాజాగా మేకర్స్ విడుదల చేశారు. ప్రోమోలో హోస్ట్ నాగార్జున తనదైన స్టైల్‌లో ఎంట్రీ ఇస్తూ, "ఆటలో అలుపు వచ్చినంత సులువుగా గెలుపు రాదు... గెలుపు రావాలంటే యుద్ధం సరిపోదు, ప్రభంజనం సృష్టించాలి... ఈసారి చదరంగం కాదు రణరంగం!" అంటూ చెప్పిన డైలాగ్స్ ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.ఇటీవల వివాదాలతో వైరల్ అయిన సోషల్ మీడియా సెలబ్రిటీలను కూడా ఈ సీజన్‌లో తీసుకొచ్చేందుకు బీబీ టీమ్ ప్రయత్నిస్తోందట. ఇప్పటికే బమ్ చిక్ బబ్లూ, పికిల్స్ ఫేమ్ రమ్య (అలేఖ్య చిట్టి) లాంటి ప్రముఖులను బిగ్ బాస్ టీం సంప్రదించిందన్న వార్తలు వినిపిస్తున్నాయి.ఇకపోతే, బిగ్ బాస్‌కి అనుబంధంగా ప్రసారమయ్యే 'బజ్' షోకు గత సీజన్ ఫేమ్ ప్రేరణ కంభాన్ని హోస్ట్‌గా తీసుకునే అవకాశం ఉందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, బిగ్ బాస్ 9 మరింత గ్రాండ్‌గా, యువతని అట్రాక్ట్ చేసే కంటెంట్‌తో తిరిగి బుల్లితెరపై హవా చూపించేందుకు సిద్ధమవుతోంది. కంటెస్టెంట్ల ఫుల్ లిస్టు అధికారికంగా వెల్లడయ్యేంతవరకూ ఈ బజ్ కంటిన్యూ అవుతూ ఉంటుంది.

## పెళ్లి మండపంలో వధువు సిగరేట్ తాగి మందేసి చిందేసింది

యువతి పెళ్లి కూతురుగా ముస్తాబై సిగరేట్, మందు తాగుతూ డ్యాన్స్ చేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. నవ వధువు పెళ్లి మండపంలో భర్త పక్కన కూర్చని పెళ్లి చేసుకోవాల్సింది పోయి ఇలా చేస్తుందని షాక్ అవుతున్నారు. పెళ్లి బట్టల్లో పూజలు చేయాల్సిన చేతులతో ఇలా చేయడం ఏంటని నెటిజన్లు మండిపడుతున్నారు. భవిష్యత్‌లో వరుడు సన్యాసం పుచ్చుకోవాల్సిందేనని ఆయనపై సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. వామ్మో ఇప్పుడే ఇలా ఉందంటే వరుడు పరిస్థితి తలుచుకుంటే భయం వేస్తుందని నెటిజన్లు వాపోతున్నారు. వరుడితో కాపురం చేస్తుండా లేక మద్యం, సిగరేట్ తో కాపురం చేస్తుందా? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్ ఇలాంటి భార్య వస్తే మాత్రం మాకు వద్దని యువకులు కామెంట్లు పెడుతున్నారు.